క్లుప్తంగా

విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ



అలంపూర్ రూరల్ : మండల పరిధిలోని క్యాతూర్ జెడ్పీహెచ్ఎస్‌లో పదో తరగతి విద్యార్థులకు ఆదివారం గద్వాల హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు రత్నసింహారెడ్డి పరీక్షల మెటీరియల్ పంపిణీ చేశారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం మాధవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

‘పది’లో విద్యార్థులు సత్తా చాటాలి



అమరచింత: విద్యార్థులు శ్రద్ధతో 20 ఏళ్ల చదువుపై దృష్టి సారిస్తే రాబోయే 60 ఏళ్ల వరకు సుఖంగా జీవితం గడపవచ్చని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. పదో తరగతి విద్యార్థుల పరీక్షల్లో సత్తా చాటాలని, తన సొంత నిధులతో ముద్రించిన స్టడీ మెటీరియల్‌ను ఆదివారం డీఎంఆర్ఎం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని గత నాలుగు నెలల పాటు ఎంతో విజ్ఞానులను సంప్రదించి క్యూర్ కోడ్‌లతో స్టడీ మెటీరియల్‌ను తయారు చేయించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కేవలం మక్తల్, జడ్చర్ల, మహబూబ్‌నగర్‌లలో మాత్రమే అమలుకు శ్రీకారం చుట్టామన్నారు. అనంతనం టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కేశం.నాగరాజ్‌గౌడ్ మాట్లాడారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శివాంత్‌రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి ఆయూబ్ ఖాన్, ఎంతఈఓ భాస్కర్ సింగ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షుడు అరుణ్ కుమార్, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఆర్ఓఆర్ ప్లాంట్ ఏర్పాటు



వీపనగండ్ల: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలకు ఆక్వాగాడ్ ఆర్ఓ వాటర్ ప్యూరిఫైర్‌ను అందజేశారు. మండల కేంద్రానికి చెందిన జెట్టి సురేందర్ (సబ్‌రిజిస్ట్రార్) రూ.45వేల విలువ గల ఆక్వాగాడ్ వాటర్ ప్యూరీఫైర్‌ను ఏర్పాటు చేసి ఆదివారం బంధులతో ప్రారంభించారు. కార్యక్రమంలో బలరాం, ప్రధాన ఉపాధ్యాయులు భానుప్రకాశ్, ఉపాధ్యాయులు ఆనంద్‌రెడ్డి, మహేష్, శ్రీనివాసులు, మహిపాల్‌రెడ్డి, హేమలత, శంకర్, ప్రేమ్‌నాయుడు పాల్గొన్నారు. సంగినేనిపల్లిలో సంగినేనిపల్లి పాఠశాలకు జయన్న తిరుమలాపురం గ్రామానికి చెందిన కృష్ణమ్మ, బాలరాజులు పాఠశాలకు సౌండ్ సిస్టమ్, పల్లా నిర్మలానర్సింహారెడ్డి ప్రింటర్, జిరాక్స్ మిషన్‌లను వితరణగా అందజేశారు.

దాతకు సన్మానం

చిన్నంబావి: మండలంలోని పెద్దదగడ గ్రామంలో ఉన్నత పాఠశాల విద్యార్థుల క్రీడలకు బహుమతులు, ప్రైజ్‌మని అందించిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఉడతల భాస్కర్‌యాదవ్‌ను ఉపాధ్యాయులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ఒక పేపర్‌బాయ్‌గా ఉంటూ చదువును వదిలిపెట్టకుండా ఒక సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా ఎదిగిన భాస్కర్ జీవితం ఎంతో మందికి ఆదర్శమన్నారు. పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్స్, పరీక్షకు సంబంధించిన మెటీరియల్‌ను అందించనున్నట్లు తెలిపారు. అనంతరం ఆయనను గ్రామస్తులు సన్మానించారు.

విలువైన జర్నలిజానికి కృషి చేయాలి

వీపనగండ్ల: విలువలతో కూడిన జర్నలిస్టులుగా పనిచేసినప్పుడే వారు పనిచేస్తున్న సంఘానికి మంచి గుర్తింపు వస్తుందని టీయూడబ్ల్యూజేఐజేయూ రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ప్రెస్‌క్లబ్‌లో టీయూడబ్ల్యూజే ఐజేయూ సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మాధవరావు, విజయ్, రవికాంత్, శ్రీనివాసులు, నాయకులు ఎం కృష్ణయ్య, శశిధర్, బాలస్వామి, శివశంకర్ తదితరులు ఉన్నారు.



ఉండవెల్లి గురుకుల పాఠశాలలో బంజారా నృత్య ప్రదర్శన



ఇటిక్యాలలో వివిధ వేషధారణలో చిన్నారులు



మానవపాడులో భరతమాత వేషధారణలో విద్యార్థులు



ఎర్రవల్లిలో పతాక ఆవిష్కరణ చేస్తున్న తహసీల్దార్ నరేష్

మువ్వన్నెల జెండా రెపరెపలు

సాక్షి నెట్‌వర్క్ : జిల్లా వ్యాప్తంగా ఆదివారం గణతంత్ర వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాలు, ఆసుపత్రులు, పోలీస్ స్టేషన్లలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మహాత్మ గాంధీ, డా.బీఆర్ అంబేడ్కర్ పలువురు స్వాతంత్య్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశం కోసం అసువులు బాసిన వారి త్యాగాలను కొనియాడారు. ప్రతి ఒక్కరూ వారి స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లినపుడే వారికి సరైన నివాళులర్పించడమని పేర్కొన్నారు. సంపూర్ణ స్వాతంత్య్రం సిద్ధించిన రోజైన జనవరి 26న వేడుకగా జరుపుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలు కార్యాలయాలు, పాఠశాలల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. రోడ్లపై ర్యాలీలు చేస్తూ స్వాతంత్య్ర సమరయోధుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని నినదించారు. మహనీయుల జీవితాలను నిత్యం స్మరించుకోవాలన్నారు. విద్యార్థులు విభిన్న వేషధారణలతో స్వాతంత్య్రం గొప్పదనం, మహనీయులు చేసిన త్యాగాలు వివరించారు.

■ కేటీదొడ్డి గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సాహిదాబేగం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కృష్ణమోహన్, ఏఓ సాజీద్, తదితరులు పాల్గొన్నారు.

■ ధరూరు గణతంత్ర దినోత్సవాన్ని మండలంలో ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ వెంకట్రావు, ఎంపీడీఓ మంజుల, పీహెచ్‌సీ వద్ద డాక్టర్ స్రవంతి జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీఆర్ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

■ ఉండవెల్లి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్ఐ మహేష్, ఎంపీడీఓ తిరుపతన్న, తహసీల్దార్ హరికృష్ణ, ఎంఈఓ రామకృష్ణ వారి కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు. విద్యార్థులు పిరమిడ్ ఆకారాలు, నృత్య ప్రదర్శన నిర్వహించారు.

రాజోళి మండల కేంద్రం రాజోళితో పాటు అన్ని గ్రామాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

■ అలంపూర్ మండల పరిధిలోని గ్రామాల్లో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. అధికారులు, నాయకులు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు.

■ అయిజ మండల కేంద్రం, వివిధ గ్రామాల్లో గణతంత్ర వేడుకలను అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా జరుపుకున్నారు. పోలీస్ స్టేషన్‌లో ఇన్‌చార్జి ఎస్సై శ్రీనివాసరావు, కమిషనర్ రాజయ్య, ఎంపీడీఓ వెంకటయ్య, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జ్యోతి జాతీయ జెండాను ఎగురవేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని సింధనూరు జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేశారు. పారిశ్రామిక వేత్త శివరామకృష్ణ ఆర్థిక సహాయంతో అందజేశారు.

■ గట్టు మండలంలోని వివిధ గ్రామాల్లో 76వ గణతంత్ర దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ శివశంకర్, ఎంపీడీఓ చెన్నయ్య, ఎస్ఐ మల్లేష్, చైర్మన్ వెంకటేష్, స్పెషల్ ఆఫీసర్ నదీమ్, ఎంఈఓ నల్లారెడ్డి, హెచ్ఎం నల్లారెడ్డి, హెచ్ఎం శశికళ, ప్రిన్సిపాల్ శోభారాణి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

■ మల్దకల్ మండలంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ జుబేర్ మొయిద్దీన్, ఎంపీడీఓ ఆంజనేయరెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ కృష్ణా, ఎస్ఐ నందికర్ జాతీయ జెండా ఆవిష్కరించారు.

■ రిపబ్లిక్ డేని పురస్కరించుకుని ధరూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన విన్యాసాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

■ అలంపూర్ పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్టులో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మిథున్ తేజ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు పెన్నులు నోట్ పుస్తకాలను, మిఠాయిలు అందజేశారు. కార్యక్రమంలో ఏజీపీ మధు, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు యాకోబు తదితరులు ఉన్నారు.

■ అలంపూర్ పట్టణంలోని ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు బీజేపీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణ అధ్యకుడు శరత్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చేసిన సేవల గురించి ఉపన్యాస పోటీలు సైతం నిర్వహించారు. కార్యక్రమంలో జంగం నాగమల్లయ్య తదితరులు ఉన్నారు.

■ ఎర్రవల్లి మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నరేష్, పీఏసీఎస్ అధ్యక్షుడు రంగారెడ్డి జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

■ శాంతినగర్ మండలంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. వడ్డేపల్లి మున్సిపాలిటీ, మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు.

■ మానవపాడు మండలంలోని ఆయా గ్రామాలలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వామిదా ఖాతూన్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ భాస్కర్, పీఏసీఎస్ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, డాక్టర్ సింధు జాతీయ జెండా ఆవిష్కరించారు.

■ ఇటిక్యాల మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నరేందర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ అజార్ మొహియుద్దీన్, ఏఓ రవికుమార్ జాతీయ జెండా ఆవిష్కరించారు. మహనీయులు గురించి వివరించారు. పలు ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణల్లో విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు పలువురిని అలరించాయి. ఉపాధ్యాయులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మహనీయుల గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



అలంపూర్‌లో కోర్టులో పుస్తకాల వితరణ



ధరూరు ఉన్నత పాఠశాలలో..



మల్దకల్ తహసీల్దార్ కార్యాలయంలో..



నందిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..



ఉండవెల్లిలో పిరమిడ్ ఆకారంలో విద్యార్థుల ప్రదర్శన



అలంపూర్ మాంటిస్సోరి పాఠశాలలో..



ఎర్రవల్లి సరస్వతి పాఠశాలలో..



అలంపూర్‌లో వందనం చేస్తున్న జడ్జి మిథున్ తేజ

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

మల్దకల్ : అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని నాగర్‌దొడ్డి గ్రామంలో లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్‌ను ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్ నర్సింగరావుల అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసాను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంజూరు కాని అర్హులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గట్టు తిమ్మప్ప ,బండారు భాస్కర్, శ్రీధర్‌గౌడు, గడ్డం కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నాగర్‌దొడ్డిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు..

మానవపాడు: మండలంలోని చంద్రశేఖర్‌నగర్‌లో ప్రజాపాలనలో భాగంగా మండల ప్రత్యేక అధికారి సక్రియనాయక్, ఎంపీడీఓ భాస్కర్, తహసీల్దార్ వాహిదా ఖాతూన్‌ల ఆధ్వర్యంలో సంక్షేమ పథకాల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు.

పథకాలు సద్వినియోగం చేసుకోండి..

అయిజ: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ నర్సింగరావు అన్నారు. మండలంలోని కుటుకనూరులో సంక్షేమ పథకాలు మంజూరు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పథకాల లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులు ఇచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ దొడ్డెప్ప, తహసీల్దార్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ప్రొసీడింగ్స్ కాపీలు పంపిణీ

అలంపూర్ రూరల్ : మండల పరిధిలోని గొందిమల్ల గ్రామంలో సంక్షేమ పథకాల ప్రొసీడింగ్స్ కాపీలను అధికారులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. నూతన రేషన్ కార్డులు రాలేదని, ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో పేర్లు లేవని, గ్రామ ప్రజలు అధికారులను ప్రశ్నించారు. లబ్ధిదారుల జాబితాను మరళా పరిశీలించాలని అధికారులను ప్రజలు కోరారు. కార్యక్రమంలో డీసీడబ్ల్యూ సునంద, ఎంపీడీఓ పద్మావతి, తహసీల్దార్ మంజుల, ఏఓ నాగర్జున్ రెడ్డి, ఏపీఓ రాజు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రొసీడింగ్ పత్రాలు అందజేత..

ఎర్రవల్లి: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. మండల పరిధిలోని బట్లదిన్నెలో తహసీల్దార్ నరేష్ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు మంజూరైన వారికి ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. పలువురు లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ చేశారు. ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాలుగు పథకాలకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజలు ఎలాంటి అపోహలకు గురికావద్దని ప్రభుత్వం అర్హులకు తప్పకుండా పథకాలను అందించేందుకు కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ శ్రీనివాసులు, డీసీసీబీ డైరెక్టర్ రంగారెడ్డి, ఏఓ రవికుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు..

శాంతినగర్ : అర్హులందరూ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ రామకృష్ణ అన్నారు. వడ్డేపల్లి మండల పరిధిలోని కొంకల గ్రామంలో గణతంత్ర వేడుకల సందర్భంగా 4 పథకాల అర్హులకు మంజూరు పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి విమల, తహసీల్దార్ ప్రభాకర్, ఎంపీఓ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, డీటీ శ్రీకాంత్‌రెడ్డి, ఆర్ఐ ఆంజనేయులు, ఏపీఓ కుమార్, కార్యదర్శులు శ్రీవాణి, ప్రజలు పాల్గొన్నారు.

ఇటిక్యాలలో ..

ఇటిక్యాల : అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని ఏడీఏ సంగీత అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గోపల్‌దిన్నె గ్రామంలో తహసీల్దార్ నరేందర్, ఎంపీడీఓ అజార్ మొహియుద్దిన్ ఆధ్వర్యంలో వివిధ పథకాలకు ఎంపికైన వారికి ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ భీంసేన్ రావు, ఏపీఓ శివజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

గుండె నిండా మువ్వన్నెల జెండా..

గద్వాలటౌన్ : గద్వాలలోని అన్ని ప్రాంతాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్యాంప్ కార్యాలయంతో పాటు పలు ప్రైవేటు సంస్థలపై ఏర్పాటు చేసిన జాతీయ పతకాలను ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై ఏర్పాటు చేసిన జాతీయ జెండాను జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ సరిత ఆవిష్కరించారు. ఆర్డీఓ కార్యాలయ ప్రాంగణం, బాలభవన్‌లో ఆర్డీఓ శ్రీనివాస్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. బీజేపీ కార్యాలయంలో నాయకుడు రామచంద్రరెడ్డి, మాజీ మంత్రి డీకే సమరసింహారెడ్డి తన నివాసం వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ పలుచోట్ల జాతీయ జెండాను ఎగురవేశారు. తెలంగాణ జన సమితి కార్యాలయంపై జిల్లా కన్వీనర్ ప్రకాష్‌గౌడ్ జెండా ఎగరవేశారు. టీడీపీ కార్యాలయంపై ఆ పార్టీ ఇన్‌చార్జి గంజిపేట రాములు, ఎంఐఎం ఇన్‌చార్జి మున్నాబాషా, సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి, సీపీఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు వారి వారి కార్యాలయాల దగ్గర జాతీయ జెండాలను ఎగుర వేశారు.



అలంపూర్‌లో జాతీయ పతాకానికి వందనం చేస్తున్న ఎమ్మెల్యే విజయుడు

మహనీయులే మనకు స్ఫూర్తి ప్రదాతలు

అలంపూర్ : స్వేచ్ఛా వాయువులను అందించిన మహనీయులే మనకు స్ఫూర్తి ప్రదాతలని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. అలంపూర్ చౌరస్తాలోని క్యాంప్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మహనీయుల చిత్రపటాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉండవెల్లిలో..

ఉండవెల్లి: మండలంలోని బస్వాపురం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో రేషన్, ఆత్మీయ, ఇందిరమ్మ, రైతు భరోస పథకాలకు సంబంధించిన లబ్దిదారులకు ఆర్డీఓ శ్రీనివాస్‌రావ్ అందజేశారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ఈ నేపథ్యంలో పలువురు గ్రామస్తులు అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. అన్ని అర్హతలున్నా మాకు ఎలాంటి పథకం అందడం లేదంటూ విన్నవించుకున్నారు. మీ కాళ్లు పట్టుకుంటాము సారు..మాకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వండి అంటు దివ్యాంగులు వేడుకున్నారు. వచ్చిన వారికి మాత్రమే అందజేశామని ప్రజలకు ఎంపీడీఓ తిరుపతన్న చెప్పడంతో కార్యదర్శి జ్యోతిని నిలదీశారు.

విరాళం అందజేత



కొత్తకోట రూరల్: మండలంలోని కానాయపల్లి గ్రామ శివారులో నూతనంగా నిర్మించిన శ్రీకృష్ణ ఆలయంలో శ్రీకృష్ణుడి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ సంధ్య, రవీందర్‌రెడ్డి దంపతులు వంతు సాయంగా రూ.25,116 ఆలయ నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పి.విశ్వేశ్వర్, ఆలయ కమిటీ సభ్యులు తిమ్మన్న యాదవ్, శివన్నయాదవ్, అద్వాని శ్రీను, మాజీ వైస్ ఎంపీపీ గుంత మల్లేష్, గుంత మల్లేష్, తదితరులు ఉన్నారు.

అందరి సహకారంతో అభివృద్ధి

ఆత్మకూర్: ఐదేళ్ల పదవీకాలంలో ప్రజలు, అధికారులు, కౌన్సిలర్ల సహకారంతోనే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రాష్ట్ర వ్యాప్తంగా ఆత్మకూర్ మున్సిపాలిటీకి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చామని చైర్‌పర్సన్ గాయత్రి, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పురపాలక మండలి సభ్యుల చివరిరోజు సందర్భంగా ఆత్మీయ వీడుకోలు సమావేశాన్ని కమిషనర్ శశిధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణ ప్రజల చిరకాలవాంఛ అయిన రోడ్డు విస్తరణను విజయవంతంగా చేపట్టామని, ఎన్నో అవమానాలు, సమస్యలు ఎదుర్కొన్నామన్నారు. ఈ సందర్భంగా రూ.13 కోట్లతో పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు వెల్లడించారు. రూ.17 కోట్లతో 2.0 తాగునీటి పథకం పనులు చేస్తున్నామన్నారు. పాలకమండలి సభ్యులను మాజీ ఎంపీపీలు శ్రీధర్‌గౌడ్, బంగారు శ్రీను, విరేశలింగం, మాజీ వైస్ఎంపీపీ కోటేష్‌లు పూలమాలలు షాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చెన్నయ్య, అశ్విన్‌కుమార్, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మంద కృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం

అలంపూర్ : పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి ఆదివారం పాలాభిషేకం చేశారు. కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు మద్దిలేటి, డేరన్, బాబు, నరసింహ్మా, రామకృష్ణ, జగ్జీవన్, ఏ. మద్దిలేటి, శేఖర్, పెద్ద బాబు, నాగరాజు, చంటి, నిర్మల్ తదితరులు పాల్గొన్నారు.

అవార్డు ప్రకటనపై హర్షం..

ధరూరు : నిరుపేదలకు ఎన్నో సామాజిక సేవలందించడంతో పాటు అనేక సంక్షేమ పథకాలను ప్రారంభానికి కారకుడైన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు పద్మ అవార్డు రావడంపై ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మండల నాయకులు రాములు, మార్లబీడు దేవదాసుల, సత్యన్నల నేతృత్వంలో ఆదివారం సాయంత్రం మండల కేంద్రంలోని వైఎస్సార్ చౌరస్తా వద్ద బాణసంచా కాల్చి సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కర్రెన్న, నర్సింహులు, సవారన్న, నర్సన్న, జేమీస్ తదితరులు పాల్గొన్నారు.



అలంపూర్‌లో మందకృష్ణ చిత్రపటానికి పాలతో అభిషేకిస్తున్న నాయకులు

వలంటీర్ ఏర్పాటుకు దాతల విరాళం

గట్టు : మండల పరిధిలోని తప్పెట్లమొర్సు ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ టీచర్ పోస్టు లేనందున ఆ స్థానంలో వలంటీర్‌ను ఏర్పాటు చేసుకునేందుకు గ్రామస్తులు విరాళాన్ని ఉపాధ్యాయులకు అందజేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రంగస్వామి గౌడ్ రూ. 10 వేలు ఉపాధ్యాయులకు అందజేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు ముక్కెరన్న రూ.10 వేలు అందజేశారు. వలంటీర్‌ను ఏర్పాటు చేసుకునేందుకు ఆర్థిక సహాయాన్ని అందజేసిన దాతలకు ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలను తెలియజేశారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న దాతలు